తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
28 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :




# మద్యం జోరు.. పల్లెలు బేజారు..!

- మద్యం బెల్ట్ దుకాణాలకు.. లేదు అడ్డుకట్టు
- విచ్చలవిడిగా పల్లెల్లో మద్యం, కల్లు అమ్మకాలు
- కల్తీ కల్లుతో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు
- మామూళ్ల మత్తు.. నిబంధనలు చిత్తు




హత్నూర నవంబర్ 27 (జనం సాక్షి) మండల కేంద్రమైన హత్నూర తో పాటు పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. ఎక్కడ పడితే అక్కడ గొలుసు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అంతా తెలిసీ అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

10లో..

### 6 గ్యారంటీల అమలులో రేవంత్ రెడ్డి
# ప్రభుత్వం విఫలం
### బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి



**వనపర్తి బ్యూరో నవంబర్ 27 (జనంసాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని భాజపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి విమర్శించారు. బుధవారం మండలంలోని నాచహల్లి గ్రామంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డితో కలిసి బూత్ కమిటీ ఎన్నిక సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ నుండి వార్డ్ మెంబర్,సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసీ, సింగిల్ విండో ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటుదామని 10లో..

## ఏం చలి రా నాయన.!

రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో చలి తీవ్రత పెరుగుతుంది. రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడులో బుధవారం తెల్లవారుజామున విపరీతంగా మంచు కమ్మేసింది. దీంతో చలి నుంచి కాపాడుకోవడానికి యువకులు చలి మంట వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.



- రాజోలి, నవంబర్ 27 (జనంసాక్షి)



# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ

- 55,000 కుటుంబాలు పూర్తి
- డేటా ఎంట్రీ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):
సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ 55 వేల కుటుంబాలు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. బుధవారం రామాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. సర్వర్ పనితీరు గురించి సంబంధిత అధికారులని ఆడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..డిప్యూటీ సీఎం ఆదేశాలను పాటిస్తూ తొందర కంటే పారదర్శక డేటా ఎంట్రీ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సర్వే ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నామని, 10లో..

## 'రైతు పండుగ'ను విజయవంతం చేయాలి
### దేవరకద్ర, మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** 10లో..
ఈనెల 28 నుండి 30వ తేది వరకు మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించబోతున్న రైతు పండగకు 30వ తేదీన జరిగే బహిరంగ సభకు పాలమూరు ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాబోతున్నారని, అందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవరకద్ర, మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. బుధవారం భుత్పూరు మండల అమిస్తా పూర్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న రైతు పండగ ఏర్పా ట్లను వారు పర్యవేక్షించారు. రైతు స్టాళ్లు, అవగాహన సదస్సు వేదిక, పబ్లిక్ మీటింగ్ ఏర్పాట్లు, రాష్ట్రంలోని నలుమూలల నుంచి విచ్చేయనున్న రైతు సోదరులకు వాహన పార్కింగ్, భోజన ఏర్పాట్లను పరిశీలించారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం

**ఉర్కొండ నవంబర్ 27 (జనం సాక్షి)**

ఉర్కొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన ఉమెంతల ప్రకాష్ తండ్రి పేరు ఉమెంతల జంగయ్య కుమారునికి సిఎం రిలీఫ్ ఫౌండ్ చెక్ 10,500 రూపాయలు రావడం జరిగింది. ఇట్టి చెక్‌ను బాధిత కుటుంబానికి జకినాలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప్ప సర్పంచ్ కృష్ణా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, అంజన్ రెడ్డి, మహేష్, యాదగిరి గౌడ్, కృష్ణయ్య, కిషోర్ ,కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు కొనసాగుతున్న కరాటే శిక్షణ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట మండలం పేరపళ్ళ పాఠశాలలో విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇస్తున్నారు. బాలికల స్వయం సంరక్షణకై తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో బాలికలకు కరాటే నేర్పించడం జరుగుతున్నది. అందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల లో కరాటే మాస్టర్ అనురాధ ప్రతిరోజు ఉదయం ఒక గంట విద్యార్థులకు కరాటే మెళకువలు నేర్పిస్తున్నారు. కార్యక్రమం మండలంలోని చాలా పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుందని అధ్యాపకుడు దూస సీతారాములు తెలిపారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

**వీపనగండ్ల నవంబర్ 27 (జనంసాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ గత కొన్ని నెలల క్రింద చనిపోవడం జరిగింది. ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఈ.జీ.ఎస్ సిబ్బంది, ఏపీవో, టిఏ, పిఎస్, సీఓ, ఎఫ్ఎలు కలిసి దివంగత బాలకృష్ణ కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన ఎంపీడీవో, కార్యాలయ సిబ్బందికి మృతిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ... దివంగత బాలకృష్ణ కుటుంబం ఇలాంటి సమయంలోనే ధైర్యం కోల్పోకుండా మనోధైర్యం తో ఉండాలని చెప్పడం జరిగింది.

# ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్‌దే ప్రభంజనం

**దీక్షా దివస్ ఇన్ చార్జి ఎలిమినేటి సందీప్ రెడ్డి**

**వనపర్తి నవంబర్ 27(జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఇకముందు రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ దే ప్రభంజనమని ఆ పార్టీ దీక్షా దివస్ ఇన్ చార్జి,యాదాద్రి- భువనగిరి జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక తెలంగాణ భవన్‌లో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 29న జరిగే దీక్ష దివస్ సన్నాహక సమావేశం జరిగింది. బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి ఉద్యమస్ఫూర్తి రగిలించే విధంగా దీక్ష దివస్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. 2009 నవంబర్ 29 న కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష మూలంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని గుర్తు చేశారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తితో మన పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపుతూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజలు ప్రస్తుతం కెసిఆర్ వైపు చూస్తున్నారని ,ఎప్పుడు స్థానిక సంస్థలు,జనరల్ ఎన్నికలలో బీఆర్ఎస్ ను



గెలిపిస్తారని జోస్యం చెప్పారు. నాయకులు ఉద్యమ స్ఫూర్తితో దీక్ష దీవస్ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ చేసిన దీక్షా దీవస్ మూడు తరాల ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రం సాదించిపెట్టిందని, అదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్ష దీవస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సూచించారు.దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు,తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలని ,కెసిఆర్ కటావుట్‌కు పాలాభిషేకం చేయాలని, ఉద్యమ స్ఫూర్తిని రగిలించే విధంగా ఫోటో ప్రదర్శన. ఆసుపత్రిలో పండ్లు, పాలు పంచి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ తెలంగాణ సాధించడమే కాకుండా, 10 ఏండ్లలో తెలంగాణ నవనిర్మాణము చేశారని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చి అరిగోస పడుతున్నారని, అందుకే దీక్ష దీవాస్ స్ఫూర్తితో ప్రజల తరుపున పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజలు రేవంత్ రెడ్డి మోసాలను గ్రహించి, కెసిఆర్ నాయకత్వం కోరుకుంటున్నారని, ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు.కెసిఆర్ తనకు వ్యవసాయ శాఖ అప్పగిస్తే రైతును రాజుగా నిలబెట్టి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చానని, కానీ నేడు రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక చర్యలు చేస్తూ వారి ఉసురుపోసుకుంటుందని, అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ వైపు చూస్తున్నారని, రాబోవు ఎన్నికలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ నాయకులు వామన్ గౌడ్, వాకిటి శ్రీధర్, పిరమేష్ గౌడ్, పెండెం కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, విశ్వేశ్వర్, కృష్ణా నాయక్, రఘుపతి రెడ్డి, వనం రాములు, వేణు, విజయ్ కుమార్, రాళ్ళ కృష్ణయ్య, రఘు రామరావు, చంద్రశేఖర్, జాత్రు నాయక్, ఉస్మాన్, టీక్యనాయక్, సేనాపతి మరియు కౌన్సిలర్స్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాగనూరు పాఠశాలను సందర్శించిన స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకట్ నరసింహారెడ్డి

**మాగనూర్ నవంబర్ 27 (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పి ఉన్నత పాఠశాలను బుధవారం రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డైరెక్టర్ వెంకట నరసింహ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి సందర్శించారు. పాఠశాలలో ఈ నెల 26న మంగళవారం చోటు చేసుకున్న కలుషిత ఆహారం ఘటన తాలూకు విచారణ చేసేందుకు వచ్చిన ఆయన కలెక్టర్ తో కలిసి పాఠశాలలో నిలువ ఉంచిన బియ్యం స్టాకును, వంటగదిని, పరిసరాలను,వంటకు ఉపయోగించే సరుకులను పరిశీలించారు. అలాగే మిషన్ భగీరథ అధికారులు పాఠశాలలో విద్యార్థులు తాగే నీటిని నమూనాలను వారు పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని పెడుతున్నారా లేదా అని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. వంటకు ఉపయోగించే బియ్యాన్ని, పప్పు, ఉప్పు, కారం, పసుపు నూనెను చూశారు. అలాగే అక్కడ మధ్యాహ్నం భోజనానికి వండుతున్న అన్నం, పాలకూరను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శిబిరానికి వెళ్లిన ఆయన విద్యార్థులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మిని అడిగి తెలుసుకు న్నారు. ప్రస్తుతానికి సాధారణ పరీక్షలు చేస్తున్నారని, విద్యార్థుల రుగ్మతలను బట్టి అవసరమైతే రక్త పరీక్షలు చేస్తారని ఆమె తెలిపారు. అనంతరం వెంకట నరసిం హారెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నా యక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలంతో కలిసి పాఠశాల హెచ్ఎం గదిలో పాఠశాల ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులు, గ్రామ మహిళా సమైక్య సభ్యులు,



పదో తరగతి విద్యార్థులతో వేర్వేరుగా మంగళవారం నాడు జరిగిన ఘటన తాలూకు విచారణ నిర్వహించారు. మంగళ వారం నాడు జరిగిన ఘటన గురించి ఆరా తీశారు. వరుసగా ఇదే పాఠశాలలో ఎందుకు ఇలాంటి ఘటన చోటు చేసుకుంటుందని వారిని ప్రశ్నించారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన వారిని కోరారు.



## రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలకు అమరవాయి విద్యార్థుల ఎంపిక

**మల్దకల్ నవంబర్ 27 (జనంసాక్షి)**

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ జిసిహెచ్ ఎస్ గ్రౌండ్ ఈనెల 29 నుండి జరగబోయే రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలకు ఉమ్మడి పాలమూరు జిల్లా మల్దకల్ మండలం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తేజస్విని (8 వ తరగతి)త్రివేణి (9వ తరగతి) కేశవర్ధన్ (9వ తరగతి),లోకేష్( 9వ తరగతి)ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియమ్మ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## కుల గణన సర్వే ఆన్లైన్ పరిశీలిస్తున్న డిపిఓ



**మల్దకల్ నవంబర్ 27(జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని కుటుంబ సమగ్ర సర్వే వివరాలు ఇటీవల అధికారులు పూర్తి చేశారు.గత రెండు రోజుల నుంచి ఆయా గ్రామాల్లో మండల కేంద్రాల్లో కుటుంబ సభ్యుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడానికి ఎల్కూర్ గ్రామ పంచాయతీలలో ఆన్లైన్లో వివరాలను డిపిఓ శ్యాంసుందర్ పరిశీలించారు. ఎవరిని ఆన్లైన్లో నమోదు చేశారని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీఓ రాజశేఖర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మాబి తదితరులు ఉన్నారు.

# సంఘటితంగా ఉందాం..సమస్యలను పరిష్కరించుకుందాం



## బికేఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబా

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):**

రైతులంతా సంఘటితంగా ఉండి సమస్యలను పరిష్కా రించుకుందామని బికేఎస్ జోనల్ కార్యదర్శి వేంకొబా అన్నారు. బుధవారం దామరగిద్ద మండలం బిజెఎస్ నూతన కమిటీ ఎన్నుకోన్నారు. సందర్భంగా భారతీయ కిసాన్సంఘ్ ఆధ్వర్యంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి గుమ వెంకోబ సమక్షంలో దామరగిద్ద మండల మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు మొగలప్ప లింగరెడ్డి పల్లె శరణయ్య స్వామి కోశాధికారి క్యాతంపల్లి విద్యుత్ ప్రముఖ మహిపాల్ పిడంపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు బాలచందర్ రెడ్డి ఉడుముల గిద్ద దామరగిద్ద మండల గౌరవ అధ్యక్షులు మణికప్ప సజనాపురం జిల్లా గో ప్రముఖ అనంతరెడ్డి దామరగిద్ద సమక్షంలో నూతన మండల అధ్యక్షునిగా మద్దెలబీడ్ సుభాష్. ఉపాధ్యక్షుడిగా ఉడుముల గిద్ద భీమ్పప్ప కార్యదర్శిగా బాపనపల్లి రమేష్ ఉపాధ్యక్షుడు పిడంపల్లి వడ్డే మైపాల్ సహాయ కార్యదర్శిగా తిరుపతి మున్నంపల్లి . గప్ప నర్సప్ప కోశాధికారిగా రాజును 11 మంది సభ్యులుగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వెంకొబా మాట్లాడుతు అధికారుల సూచనలు పరిగణలోకి తీసుకొని సమస్యను పరిష్కరించడానికి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి భూసారం పెంచి అధిక దిగుబడి సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రసాయనిక ఎరువులు లేని ఆహార ధాన్యాన్ని పండించాలని అన్నారు. కూరగాయలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతి రైతు ఆర్థిక స్వలాభం సాధించాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో అందరికీ సహాయ సహకారాలు అందించానికి ముందుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షులు దామరగిద్ద, సజనాపురం, గడ్డి మునిక న్నల్లి, ఉడుములగిద్ద పిడం పల్లి, లింగిరెడ్డిపల్లి, బాపనపల్లి, క్యాతంపల్లి, మల్రెడ్డిపల్లి, కాన్కుర్తి, నరసాపురం, అన్నసాగర్, గతుప రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు విజయవంతం చేద్దాం

## కాంగ్రెస్ అధ్యక్షులు కార్వాకుల వెంకట్ రాములు



**పెబ్బేరు నవంబర్ 27 (జనం సాక్షి)**

ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్లో ఈనెల 30న నిర్వహించే రైతు సదస్సు కు రైతులందరూ పాల్గొని విజయవంతం చేద్దాం అని బుధవారం పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్వాకుల వెంకట రాములు కోరారు. ఆధునాతన సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 150 స్టాళ్లతో వివిధ రకాలను వ్యవసాయ ఉత్పత్తుల ఏర్పాటు చేసి ప్రదర్శన ఇస్తారు. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్ జి చిన్నారెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ఉన్నంత అధికారులు పాల్గొంటున్నారు. కావున రైతులందరూ ఈ సదస్సును భారీ సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు.




# యోగతో శారీరక రుగ్మతలు దూరం

## జిల్లా ప్రోగ్రాం అధికారి. డి ఆర్ సురేష్

**బిజినేపల్లి నవంబర్ 27 (జనం సాక్షి)**

సమాజంలో ప్రతి ఒక్కరు యోగా చేయడం వల్ల శారీరక రుగ్మతల నుండి దూరం అవుతారని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డిఆర్ సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగా శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యోగా చేయడం వల్ల షుగర్. బిపి. అధిక బరువు. హృదయ శ్వాస సంబంధ. మానసిక శారీరక రుగ్మతల నుండి విముక్తి పొందవచ్చు అన్నారు. అదేవిధంగా విద్యార్థుల శారీరక ఎదుగుదలకు గర్భిణీలకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిరంతరం యోగా చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజహర్. యోగా శిక్షకులు శివలీల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 27 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో బుధవారము ఉచిత పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి, గాలికుంటు వ్యాధి మహబూబ్నగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో పశు వైద్య సిబ్బంది నిర్వహించారు. గ్రామాల్లో వ్యవసాయం అభివృద్ధి కావాలంటే పశు సంపద తోడు ఉంటేనే రైతు కుటుంబాలు ఆర్థికంగా మేలు జరుగుతాయని పశుసంవర్ధక శాఖ అధికారిడాక్టర్. కె.శంకరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల దిగుబడి పెంపుకు పాడి రైతులు నిత్యం పాడి పశువులకు సరైన పోషణ, పోషక ఆహారం, బలమైన దినుసులతో దానాన్ని తయారు చేసి అందించాలని అన్నారు. చుడి పశువులు కూడ తప్పకుండా గాలి కుంటూ నివారణ టీకాలు చేయించాలన్నారు. ఈ శిబిరంలో అధికారులు 12 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి వాటికి తగిన మందులు, చికిత్స నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు మండల పశువైద్యాధికారి డాక్టర్ శంకరయ్యతో పాటు ఆలూరు పశు వైద్యాధికారి డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ప్రియాంక, వెటర్నరీ అసిస్టెంట్ కనకరాజు, పృథ్వి రావు, గోపాలమిత్ర సూపర్వైజర్ సూర్యారెడ్డి గోపాలమిత్రలు గంగాధర్, శివశంకర్గౌడ్, పరమేష్ నాయుడు గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి పాటుపడుదాం

## మున్సిపల్ ఆర్వో నర్సింలు

**జిన్నారం నవంబర్ 27(జనంసాక్షి)**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీలో పరిశ్రమల యాజమాన్యాలు సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ ఆర్వో నర్సింలు కోరారు! పారిశ్రామిక వాడలోని సృజన స్టీల్ పరిశ్రమ యాజమాన్యులు చెల్లించాల్సిన 31,87,548 రూపాయలను చెక్కు రూపంలో యజమాన్యాలు ఆర్వో నర్సింలుకు బుధవారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్లు నిర్మల రెడ్డి, మల్లికార్జునరియు మున్సిపల్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# మహర్షి భగీరథుని విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**జిన్నారం నవంబర్ 27(జనంసాక్షి)**



పటాన్ చెరువు నియోజకవర్గం గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో సుమారు మూడు లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన భగీరథుడి విగ్రహాన్ని స్థానిక పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుల్ని స్థానిక నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

# చిన్న చిన్న పైపులతో నిర్మాణాలు చేపట్టాలి

**జిన్నారం నవంబర్ 27(జనంసాక్షి)**



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతు న్నాయని, మాజీ పంచాయతీ సభ్యులు భాస్కర్ స్థానిక కాలనీవాసులతో కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు పనులు జరుగుతున్న తీరుపై ఆరతీయాలని కాలినవాసులు డిమాండ్ చేశారు. అలాగే చిన్న పైపులు కాకుండా పెద్ద పైపులను ఉపయోగించి నిర్మాణలు చేపట్టాలని సూచించారు. లేకుంటే భవిష్యత్తులో పరిశుద్ధ సమస్యలు తలెత్తుతాయని అని వాపోయారు.

# ఐక్యమత్యంతోనే రాజ్యాధికారం

## బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు శ్రీశైలం

**హత్నూర, నవంబర్ 27 (జనంసాక్షి)**



బీసీలంతా సమైక్యతా భావంతో ముందుకు సాగితేనే రాజ్యాధికారం సాధిస్తామని బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే కుల గణన ప్రక్రియతో బీసీలకు రిజర్వేషన్ శాతం పెరిగే ఆస్కారము ఒదని వారన్నారు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బీసీలు రాజకీయంగా ఎదగాలని వారు కోరారు. పదవుల వ్యామోహంలో పడి ఐక్యతను కోల్పోవద్దని వారు సూచించారు. స్వార్థరాజకీయ నాయకులు చెప్పే అబద్ధపు ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా బీసీ వాదాన్ని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయికి ఎంపికైన కల్వరాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**వీపనగండ్ల, నవంబర్ 27 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో భౌతిక శాస్త్ర విభాగంలో రెన్యువబుల్ ఎనర్జీ రీసోర్స్(పునరుత్పాదక శక్తి వనరులు) అనే అంశంపైన ఆంగ్లము తెలుగు మాధ్యమాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండల పరిధిలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కల్వరాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు పదవ తరగతి విద్యార్థి అభినవ్ ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానం, కేజీబీవీ పాఠశాల నుండి ఎం చందన తెలుగు మాధ్యమంలో ప్రథమ స్థానం సాధించి నవంబర్ 30వ తారీఖున జిల్లాస్థాయిలో బాల భవన్లో నిర్వహించే వ్యాసరచన పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు భాను ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ చారి, ఎఫ్పిఎస్టి జిల్లా ఉపాధ్యక్షుడు, బలరాముడు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్, జి మహేష్ తదితరులు విద్యార్థులను అభినందించారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సదాశివపేట నవంబర్ 27(జనం సాక్షి)**

మండల పరిధిలోని నిజాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మణయ్య, ఉపాధ్యాయులు మార్తాండ రావు, సోమ లింగం, బుచ్చప్ప, మైసవోద్దీన్ సంగమణి, కృష్ణ, హరి, అంజాద్అలీ, విద్యార్థులు ధనుంజయ, పాండు, రవి, వాసవి, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.



## పునరుత్పాదక శక్తి వనరులపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**శివ్వంపేట నవంబర్ 27 (జనంసాక్షి)**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలో భాగంగా బుధవారం శివంపేట మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో నిర్వహించారు. అయితే "పునరుత్పాదక శక్తి వనరులు" అనే అంశంపై విద్యార్థులకు ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గొట్టిముక్ల పాఠశాలకు చెందిన కే. శ్రీవల్లి కు మొదటి స్థానం సాధించగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివంపేట్‌కు చెందిన రేవతి కి రెండవ స్థానం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చునాయక్, శివంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, పెద్దగొట్టిముక్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ లతో పాటు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్టు

**కృష్ణ, నవంబర్ 27 (జనం సాక్షి)**

ఉమ్మడి మాగనూరు విద్యార్థుల సంఘటనలకు కప్పిపుచ్చుకోవడానికి కృష్ణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మంగళవారం సాయంత్రం ఉమ్మడి మాగనూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో రెండోసారి ఫుడ్ పాయిజన్ అస్వస్థతకు గురి కావడం జరిగింది. ప్రభుత్వం తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి పోలీసులచేత అర్ధరాత్రి బారాస నాయకులను అరెస్టులు చేశారు. సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయకుండా ఇలా అరెస్టులు చేయడం తప్పులు, ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం భారత రాష్ట్ర సమితి కృష్ణ మండల కృష్ణ మండల ఉపాధ్యక్షుడు శంకర్ టౌన్ ప్రెసిడెంట్ గిరి తాత, కృష్ణ రెడ్డి, శేఖర్ నశీర్, ఇంటి దగ్గర వెళ్లి అరెస్టు చేసిన పోలీస్ సిబ్బందిలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది

### తహసీల్దార్ దయాకర్ రెడ్డి

**కృష్ణ, నవంబర్ 27 (జనం సాక్షి)**





కృష్ణ మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కున్సీ నందు ఓటర్ నమోదు ఓటరు నమోదు మరియు అవగాహన కార్యక్రమంలో భాగంగా హాజరైన తహసీల్దార్ దయాకర్ రెడ్డి ఓటు ఓటు విశిష్టత గురించి తెలియజేస్తూ విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న స్కూల్ లీడర్ మాదిరి ఎన్నికల సరళిని పరిశీలించి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి చక్కటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఓటు విశిష్టతను తెలియజేసే రంగవల్లులను పరిశీలించి వేసిన విద్యార్థినిలను ప్రశంసించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయిని సంతోషి, పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహులు, రమేష్, ఖాసిం అలీ, నరేందర్, నరసింహులు, ఉషా, నాగేష్, బిఎల్‌లో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన విషయంలో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కున్సి ని కృష్ణ మండల రెవెన్యూ అధికారి దయాకర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని వండే తీరుని, మధ్యాహ్న భోజన నిలువను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఇట్టి విషయంలో తగు సూచనలు వంట వారికి, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన విషయంలో నిరంతర పర్యవేక్షణ, అప్రమత్తత చాలా అవసరమని ఈ సందర్భంగా వారు తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, పాఠశాల ఉపాధ్యాయులు నరసింహులు, రమేష్, ఖాసిం అలీ, నరేందర్, ఉష, నరసింహులు, నాగేష్, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6న నిర్వహించే బహుజన విద్యార్థి మేళ సభను జయప్రదం చేయండి

**నాగర్ కర్నూల్ ఆర్సీ నవంబర్ 27(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బహుజన విద్యార్థి మేళ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కో.కన్వీనర్ బోరెల్లి సురేష్మా మాట్లాడుతూ బహుజన విద్యార్థి సమైక్య నిరంతరం పేద,మధ్యతరగతి విద్యార్థుల సమస్యల పట్ల, ప్రభుత్వ హాస్టల్‌లలో చదువుకునే విద్యర్థుల సమస్యల పట్ల, ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో పాఠశాలలో, కళాశాలలో ఉన్నటువంటి సమస్యల పట్ల నిరంతరం పోరాడుతుంది అని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో వున్న స్కాలర్షిప్ లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన పేద విద్యార్థుల చదువు కోవాలంటే ఇబ్బంది పడతారని ఆయన తెలిపారు. అదేవిధంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థలో వున్నాయి వాటిని వెంటనే గుర్తించి మైనర్ రిపేర్ లు చేయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి. ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



కె.రామకృష్ణ, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి అండ మేఘన్న చేయూత!



**శ్రీరంగాపూర్ నవంబర్ 27 (జనంసాక్షి)**

శ్రీరంగాపురం మండల పరిధిలోని కంబాలాపురంగ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన జయరాం అనారోగ్యంతో బుధవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారిదృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం చేయవలసిందిగా కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మృతుడి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలోకంబాలపురం గ్రామ కాంగ్రెస్ క్రషర్ శాంతయ్య గార్లచేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల మరియు గ్రామనాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, కంబాలాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు బలరాం నాయక్, బొయ్య కృష్ణయ్య, క్రషర్ భాస్కర్, తదితరులు పాల్గొని మృతదేహానికి నివాళులర్పించారు.

## సెల్ఫోన్ దుష్ప్రభావాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన

**శివ్వంపేట నవంబర్ 27 జనంసాక్షి :**



నిజం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో బుధవారం శివంపేట మండలంలోని ప్రధానోపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సెల్ఫోన్ వాడడం వల్ల కలిగేటువంటి దుష్ఫలితాలు అలాగే దీర్ఘకాలికంగా ఉన్న వ్యాధులను ఫిజియోథెరపీ ద్వారా మనం ఏ రకంగా తగ్గించుకోవచ్చు అనే అంశంపై డాక్టర్. రమేశ్, మరో డాక్టర్ వెంకటరమణ లు ప్రధానోపాధ్యాయులకు వివరించారు. అదేవిధంగా పాఠశాల స్థాయిలోని విద్యార్థులకు కలిగేటువంటి తలనొప్పి, కడుపునొప్పి, మైగ్రేన్, మెడ నొప్పులు, ఫిజియోథెరపీ ద్వారా ఏ రకంగా ఉపశమానం పొందవచ్చునని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చానాయక్, మండలంలోని అన్ని గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోతుల కుంట తండాలో ఘనంగా తుల్జభావని వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్

**ఖిల్లా ఘనపురం నవంబర్ 27 (జనం సాక్షి)**



ఖిల్లా ఘనాపురం మండల పరిధిలోని కోతుల కుంట తండ లో తుల్జా భావాని పండుగలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కోతులకు కుంట తండ పండు నాయక్ ఇంటిలో జరిగిన పండుగా సంబరాలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్ పాల్గొని పండు కుటుంబ సభ్యులకు తుల్జా భావాని పండుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవి నాయక్ మాట్లాడుతూ,మా గిరిజనుల ఆరాధ్య దైవం ఆయన తుల్జా భవని పండుగలను వారి వారి తండాలలో ఘనంగా నిర్వహించుకుంటారు అని ప్రతి ఇంటిలో పండగా వాతావరణం ఏర్పడుతుంది ఎలాంటి బేషజాలు లేకుండా తండా వాసులు అందరు కలసి మెలసి ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే ఏకైక పండుగా తుల్జా భావాని పండుగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, పండు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో

## జిల్లా అధికారి లలిత కుమారి



ఝరాసంగం,నవంబర్ 27(జనం సాక్షి):

బేటి బచావో -బేటి పడావో బాలికలకు వరమని, పిల్లల సంరక్షణ అందరి బాధ్యతని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ (మండల ప్రత్యేక)అధికారి లలిత కుమారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపులే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల్లో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో- భేటీ పడావో పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు బాలల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, హెల్ప్ లైన్ నెంబర్లు 181, 1098ల టోల్ ఫ్రీ నెంబర్లకు గురించి వివరించారు. అనంతరం విద్యార్థుల కోసం వండుతున్న వంట సామాగ్రిని, రికార్డులను పరిశీలించారు. భోజనానికి నాణ్యమైన సరుకులను వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుధాకర్, సీడీపీవో అంజమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేసిల్ల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధి పనులకు లక్ష విరాళాన్ని అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట బ్యూరో నవంబర్ 27 (జనం సాక్షి)

సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్ గ్రామం లో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ అభివృద్ధికి,మిగులు పనులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు.. గత ప్రభుత్వం లో హరీష్ రావు10లక్షలు నూతన ఆలయ నిర్మాణానికి మంజూరు చేయగ మిగులు పనుల కొరకు అదనంగ మరో లక్ష అవసరం ఉన్నాయని గ్రామస్తులు హరీష్ రావు ద్రుష్టి కి తీసుకెళ్లగా స్వంత డబ్బులు లక్ష రూపాయలను హరీష్ రావు విరాళంగా మాజీ ఎంపీపీ చందర్ రావు, ఆత్మ కమిటి చైర్మన్ ప్రభాకర్ వర్మ, రైతు బందు మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు యాదయ్య బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులతో ఆలయ కమిటీ కి పంపించారు హరీష్ రావు కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాజ్యాంగం పేరేత్తే అర్హత లేదు

## జిల్లా అధికార ప్రతినిధి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ

నంగునూర్, నవంబర్ 27(జనం సాక్షి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన సామాజిక న్యాయం అంటే సమాన పంపిణీ అని. వర్గీకరణ వ్యతిరేక శక్తులకు అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత లేదని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ దేవులపల్లి రాజేందర్ అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 30 సంవత్సరాలుగా జరుగుతున్న న్యాయమైన ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మాలలు మద్దతు పలికి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని



దేవులపల్లి రాజేందర్ కోరారు. వర్గీకరణను వ్యతిరేకిస్తున్న వారు ఎవరైనా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పనిచేస్తున్న వారే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, మాజీ వార్డ్ నెంబర్ దేవులపల్లి గణేష్, దేవులపల్లి చింటూ, దేవులపల్లి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పట్టించుకొని కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

ఝరాసంగం,నవంబరు 27(జనం సాక్షి):

గ్రామ సమస్యలను పట్టించుకోకుండా, వారనికి రెండు సార్లు గ్రామానికి వచ్చే తుమ్మనపల్లి పంచాయితీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఎంపిడివో సుధాకర్ కు గ్రామస్తులు వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేరుకపోయిన మురుగు కాల్వల శుభ్రత, వీధిలైట్లును ఏర్పాటు చేయాలని పలుమార్లు పంచాయితీ కార్యదర్శికి వినవించుకున్న పట్టిం చుకోవడం లేదన్నారు. మురుగు వల్ల గ్రామంలో దోమలు విపరీతంగా పెరిగి రోగాలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇట్టి కార్యదర్శిని తమ గ్రామం నుంచి తొలగించాలని ఎంపిడివోను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుధాకర్ రెడ్డి, జైపాలరెడ్డి, సంగయ్య, భాస్కర్ రెడ్డి, తదిరులు పాల్గొన్నారు.



# చదువుతోనే విద్యార్థుల భవిష్యత్తు

మల్దకల్ నవంబర్ 27(జనంసాక్షి)

మండలంలోని 9,10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు,ప్రత్యేక కార్యాచరణ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్దకల్ మండలములో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో అమరవాయి, పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తుకై కెరీర్ గైడెన్స్, మోటివేషన్ తరగతులు నిర్వహించి, విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు.తదనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అమరవాయి ప్రధానోపాధ్యాయులు నరేష్, పాల్వాయి జిహెచ్ఎం నరసింహస్వామి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాలల సింహ గర్జన గోడపత్రిక విడుదల

బిజినేపల్లి నవంబర్ 27 (జనం సాక్షి)

డిసెంబర్ 1న హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన మాలల సింహగర్జన గోడపత్రికను బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధికార ప్రతినిధి సామ మహేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు తక్కువగా ఉన్నారంటున్నారు కాబట్టి మనం వేలాదిగా తరలి వెళ్లి మన సభను విజయవంతం చేయాలని ఈ సభకు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పాదయాత్ర ద్వారా వస్తున్నారన్నారు. ఈ పాదయాత్రలో బాగాస్వామిలై మాలల సింహగర్జనను విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూన నిరంజన్, జిల్లా విద్యార్థి విభాగం ఎద్దుల ఉదయ్, మండల అధ్యక్షుడు ఎద్దుల శివ, సామ విష్ణు, శ్రీకాంత్, బాలరాజ్, దాము, మల్ల స్వామి, బాలరాజ్, చరణ్, చెన్నయ్య, బుచ్చన్న, ఆంజనేయులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నంగునూర్ మండల అధ్యక్షుడుగా రంగదాం బాను

నంగునూర్ నవంబర్ 27(జనం సాక్షి)



నంగునూరు మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి నంగునూ రు మండలం తిమ్మా యిపల్లి గ్రామానికి చెందిన రంగదాం భానును నంగునూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నియామక పత్రం ను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, నంగునూరు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు, యాదగిరి, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలు

జిన్నారం నవంబర్ 27(జనంసాక్షి)

పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణ వద్ద ప్రజా పాలన ఉత్సవాలు 2024 సంవత్సరం కార్యక్రమంలో భాగంగా కళాకారులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాకారుడు వినేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ ఆటపాటపాటలతో గ్రామ ప్రజలలో చైతన్యం ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.



# రాజారాం తాండలో ఉచిత పశు వైద్య శిభిరం

కంగ్టి నవంబర్ 27 (జనం సాక్షి)

మండలంలోని రాజారాం తండాలో బుధవారం జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహాకారం తో ఉచిత పశువైద్య శిభిరం ఏర్పాటు చేశారు. అంతకు ముందు మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల పశువైద్యాధికారి డాక్టర్ ముస్తాక్ ,గోపాల మిత్ర సూపర్ వైజర్ పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా డా. ముస్తాక్ పశు పోషకులకు పశువుల పోషణ పై అవగాహన కల్పించారు. కాలను గుణంగా వచ్చే వ్యాదులు నివారణ టీకాలు గురుంచి తెలిపారు. తండాలో 12 పశువులకు గర్భస్త పరీక్షలు, 8 పశువులకు సాధారణ చికిత్సలు 2 పశువులకు గర్భస్థ టీకాలు 24 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా సూపర్ వైజర్ తుక్కా రెడ్డి ,గోపాల మిత్రలు జె మోహన్, మోహినొద్దీన్ పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలి

### కల్వకుర్తి పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 27 (జనంసాక్షి)**

దళారులను నమ్మి రైతులు మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కల్వకుర్తి పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని 500/- రూపాయల బోనస్ ను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, రైతులు శ్రీను, శ్రీశైలం, కొండల్ రెడ్డి, ప్రభాకర్, వెంకట్, సుల్తాన్, ఈశ్వర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## జూపల్లి నుంచి వంగూరు గేటు వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలి

విలేకరులతో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి

**చారకొండ, నవంబరు 27 (జనం సాక్షి)**

మండలంలోని జూపల్లి నుండి వంగూరు గేట్ వరకు మూడు కిలోమీటర్లు ఉన్న లింకు రోడ్డుకు బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంబించాలని సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి అన్నారు. బుధవారం ఆయన చారకొండలో విలేకరులతో మాట్లాడుతూ జూపల్లి నుంచి వంగూరు గేటు వరకు ఉన్న మట్టి రోడ్డు అడుగుకో గుంత ఏర్పడడంతో వాహనదారులు నరక యాతన పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. గతంలో ద్విచక్ర వాహనదారులు గుంతలో పడి ఆసుపత్రుల పాలయిన సంఘటనలు ఉన్నాయని ఆరోపించారు. రోడ్డు ప్రమాదకరంగా ఉన్న పట్టించుకునే నాదుడే కరువయ్యారని ఆన్నారు. గత ప్రభుత్వం పది ఏళ్లు అధికారంలో ఉన్నపుడు పాలకులు బిటీ రోడ్డు వేస్తానని చెప్పిన హామీలన్ని కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నాయకులు, ఎమ్మెల్యేలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు గురించి మరిచిపోయారని అన్నారు. జూపల్లి నుంచి వంగూరు గేట్ వరకు ఉన్న మట్టి రోడ్డును వెంటనే బీటీ రోడ్డుగా మార్చి వాహదారులకు సౌకర్యం కల్పించాలని లేకుంటే అదే రోడ్డుపై బీటీ రోడ్డు వేసేవరకు నిరహారదీక్షలు, దశల వారిగా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు మధు, నాయకులు శ్రీకాంత్, శేఖర్, దేవేందర్, రాకేష్, రామస్వామి, శ్రీను, వెంకటయ్య, హుసేన్ పాల్గొన్నారు.

### వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

**వనపర్తి బ్యూరో నవంబర్27 (జనంసాక్షి)**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం ఏదుల మండల పరిధిలోని చెన్నారం లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

## మూగ జీవాల సేవల్లో ప్రథమం, జీతాల్లో అధమం

### 1962 సిబ్బందిని పట్టించుకోని ప్రభుత్వం

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 27 (జనం సాక్షి)**

మూగజీవాల బాధను అర్థం చేసుకొని చికిత్స చేసే సేవకులు, మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి వచ్చి చికిత్స లో మూగజీవాల సేవ పథకం జీవితంలో అధమమని రాష్ట్రంలో 1962 మంది సంచార వైద్యశాలలో పనిచేస్తున్న తమకు జీతాలు అందడం లేదని వెంటనే ఈఎంఆర్ సంస్థ జీతాలను చెల్లించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2017వ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలను రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన100 వాహనాలు క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తూ పాడి రైతు ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారని, తెలంగాణ ప్రభుత్వం



ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 100 వాహనాల్లో పనిచేస్తున్న పశు వైద్యాధికారి, పారావెట్ పైలెట్, హెల్పర్ లకు ఈఎంఆర్ అనే సంస్థ నడిపిస్తున్నా సకాలంలో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయితే తప్ప సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని,గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఉద్యోగుల కుటుంబ పోషణ భారమైందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈఎమ్ఐర్ అనే సంస్థ సిబ్బందికి నిధులు సర్దుబాటు చేసిన ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడంతో బకాయి పడ్డ జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, 1962 వాహనాల్లో మందులు కూడా నిండుకోవడంతో క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం అందించలేని పరిస్థితి వచ్చిందని సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో పనిచేసే 1962 సిబ్బందికి వేతనాలకు నిధులు విడుదల చేయాలని, పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి ఉ ద్యోగుల జీతాల పెరుగుదల లేదని జీతాలను పెంచి ఉద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మల్లేష్ 1962 ఉద్యోగి గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయకపోవడంతో వేతనాలు రావడం లేదని దీనితో పనిచేస్తూ ఆర్థికంగా ఉద్యోగులు చితికిపోతున్నామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల వేతనాలను పెంచి సకాలంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### ధర్మ సమాజ్ పార్టీ

**మాగనూరు నవంబర్ 27 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చిలగటమాడుతుందని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. మాగనూరు జిల్లా ఉన్నత పాఠశాలలో వరుస ఘటనలతో మధ్యాహ్నభోజనము,మంచినీళ్లు,వంట సరుకులు వీటన్నింటినీ కూడా ఫుడ్ సేఫ్టీ అధికారుల ద్వారా పరీక్షించి సమస్య ఎక్కడ ఉందో తెలుసుకొని సమస్యని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ధర్మసమ్మజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగా మహిళా సంఘం ఆధ్వర్యంలో దళిత మహిళలను వంట చేయడానికి నియమించి ఒకేరోజు వంట వండిన దళిత మహిళలపై నింద వేసి వారిని తొలగించడం సరికాదన్నారు వెంటనే మహిళా సంఘం సభ్యులను వంట చేయడానికి తీసుకోవాలని వారు కోరారు, మధ్యాహ్న భోజనం ఫుడ్ పాయిజన్ విషయంలో ప్రభుత్వ వైఫల్యాన్ని పక్కదారి పట్టించేందుకు రకరకాల కారణాలతో తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తుందని ఫుడ్ పాయిజన్ గల కారణాలను నిశితంగా పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ



కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నారాయణపేట జిల్లా కమిటీ నాయకులు గువ్వల శివరాజ్, శ్యామ్, డేవిడ్, బలిజ వీరేష్, గోపాలకృష్ణ, జి కృష్ణ, మన్నెం, అశోక్, సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమ అరెస్టులు సరికాదు

**మాగనూరు నవంబర్ 27(జనం సాక్షి)**

మాగనూరు మండల ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, మరియు సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని సిపిఎం సీనియర్ నాయకులు భరత్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి లు ఖండించారు, బుధవారం అరెస్టు అయిన వారిని పరామర్శించి మాట్లాడుతూ జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్లో మంగళవారం రోజు 40 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యి 40



మంది విద్యార్థులను మక్తల్ హాస్పిటల్ కి తరలించారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందనారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, నయుం, డివైఎఫ్ఐ నాయకులు రాఘవేందర్, నరేష్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాకేత్, అంబరీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకమ్మి మోసపోవద్దు

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోవర్ధన్ సాగర్

**వనపర్తి,నవంబర్27(జనంసాక్షి):**

ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను ప్రైవేటులో మధ్య దళారులకు అమ్ముకొని పోసపోవద్దని వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జి.గోవర్ధన్ సాగర్ రైతులను కోరారు బుధవారం జిల్లా



పరిధిలోని పాన్ గల్ మండలం నిజామాబాద్ సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సన్నరకంకు రూ. 500 బోనస్ ఇస్తుండడం తో రైతుకు అదనంగా ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమం లో ఏవో రాజ వర్ధన్ , సీఈఓ భాస్కర్ గౌడ్, ఏఈఓ శైలజ,మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి. మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి, మాజీ సర్పంచ్ జయరాములు సాగర్,నాయకులు. పుల్లారావు ,రామ్ చందర్, నరేందర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గణేష్. రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలపై అలరించిన కళాకారుల ప్రదర్శన

**మఖ్తల్ నవంబర్ 27 (జనంసాక్షి)**

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశానుసారంగా నారాయణపేట జిల్లాలోని మండలాలలో,



గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన విజయోత్సవాల కళాయాత్ర కార్యక్రమాన్ని ఈనెల 19న ప్రారంభించడం జరిగింది. బుధవారం మక్తల్ మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు ప్రారంభించారు. జక్లేర్, మంతన్ గోడ్, మక్తల్ గ్రామాలలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కళాయాత్ర కళాకారులు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ ల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జక్లేర్ పంచాయతీ సెక్రెటరీ మహేష్, పంచాయతీ సెక్రెటరీ రాజబాబు, కళాకారులు రవిశంకర్, కిరణ్, నరసింహ, బాలయ్య, లక్ష్మి, అరుణ జ్యోతి, సుగుణ, జహీర్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పల్లె పల్లెకు చేరిన అభివృద్ధి సంక్షేమ పథకాలు

**తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్ సిద్దులు**



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27( జనం సాక్షి ):** మెదక్ జిల్లాలోని రామాయం పేట్, మున్సిపాలిటీ, దామరచెరువు, ధర్మారం, తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రజా పాలన కళాయాత్ర బుధవారం చేరుకుంది. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు టీం లీడర్ సిద్దులు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజపాలన కళాయాత్ర. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్ సిద్దులు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా పాలనలో పల్లె పల్లెకు గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షలలోపు రుణాలు మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలం గాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేటువంటి యాంత్రికరణ పద్ధతులు తీసుకొచ్చిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటం కోసం కోటి మంది మహిళలను సెలెక్ట్ చేసి స్వయంకృషితో ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తూ కుటీర పరిశ్రమలు నిర్వహించి మహిళా సంఘాలకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్ సిద్ధులు, కారంగుల మాధవి, శివొల్ల కృష్ణ, జింక దేవదాసు,సందుర్ల శేఖర్, ఆస రామారావు, బిట్లఎల్లయ్య, టెక్మాల్ విజయ లక్ష్మి, తుమ్మల ఎల్లయ్య కమ్మరి నరసయ్య, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎన్ఎస్ కంపెనీ కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు హైదరాబాద్‌కి పిర్యాదు

**మానవపాడు, నవంబర్ 27 (జనం సాక్షి)**



ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్ఎన్ఎస్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని ఇటిక్యాల ఉమ్మడి మండల మాజీ ఎంపిపి భర్త శ్రీధర్ రెడ్డి అద్వర్యంలో బుధవారం శేకుపల్లి కొండేరు, జింకలపల్లి గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు ఈరోజు హైదరాబాద్‌లో ఉన్న కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ సురేష్‌కి లిఖితపూర్వకంగా పిర్యాదుచేయడం జరిగింది. తాగేనీటిని, పంటపొలాలను, పీల్చేగాలిని విషపూరితం చేస్తూ జనం శవాలపై సొమ్ములు ఏరుకుంటున్న కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పిర్యాదులో పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని, నదీజలాల కాలుష్య నియంత్రణ చట్టాన్ని యధేచ్ఛగా కాలరాస్తున్న ఎస్ఎన్ఎస్ కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని వారు కోరారు. వారితో పాటు కొండేరు మాజీ ఎంపీటీసీ భర్త వీరన్న, వీరబాబు, శేషు, గోవింద్ పాల్గొన్నారు.



## విజయవంతమైన ఈపియప్ అవగాహన శిభిరం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో చేపట్టిన ఈపీఎస్ అవగాహన శిబిరం బుధవారం విజయవంతమైందనీ జిల్లా నోడల్ అధికారి డి.బాబుల్ నాథ్ నాయక్ తెలిపారు. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ప్రాంతీయ కార్యాల యం మాదాపూర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రతి నెల 27 న నిధి ఆప్కే నిఖట్ -2.0 (భవిష్యనిది సంస్థ ఉద్యోగుల నిర్వహిస్తుందని ఉద్యోగుల సమస్యలు అక్కడికి అక్కడే పరిష్కారముచూపుతోందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఈ హియస్ చందాదారుడి అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి సమస్యలను అడిగి నివృతి చేసుకున్నారు. ఉద్యోగుల కెవైసి ఆధారుతో అనుసం ధానము ఎలక్ట్రానిక్ నామినేషన్ ఏలా చేసుకోవాలనే అవగాహన కల్పించారు. ఈపియఫ్ సంస్థ ద్వారా అందుతున్న పింఛను, ఇన్సూరెన్స్, పియఫ్ ఈ పథకాలలో అందుతున్న ప్రయోజనాలు వాటికి ఉద్యోగులు ఏలా ఆధారు బ్యాంకు పాన్ కార్డులను ఏలా అను సందించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమ ములో ఈపియఫ్ ప్రాంతీయ కార్యలయంలోని నారాయణపేట సీనియర్ అధికారులు సత్యశ్రీనివాస్ బీపన్ చక్రవర్తి కె.బి.రాధ ప్రిన్సిపాల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**మక్తల్, నవంబర్ 27 (జనంసాక్షి):** మాగనూరు జెడ్పి హై స్కూల్ విద్యార్థుల ఫుడ్ పాయిజన్ వరుస సంఘటనల నేపథ్యంలో మక్తల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహిస్తారన్న అనుమానంతో ఉదయం తెల్లవారుజామున నుండే మాజీ ఎమ్మెల్యేతో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పి నర్సింహా గౌడ్, మక్తల్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జె. చిన్న హన్మంతు, రాజుల ఆశిరెడ్డి లతో పాటు మాగనూర్ మండల సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మాగనూరు మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, పూలరాము, వాకిటి రాజు, డీజిల్ సాబెన్న, సుల్తాన్, మమ్మద్ హాలి, గజపతి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులను పోలీసులు అరెస్టు చేసి నారాయణ పేట జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో రోజుకో విద్యార్థి మృతి

**యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్**



**వనపర్తి బ్యూరో నవంబర్ 27 (జనంసాక్షి)** ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో రోజుకో విద్యార్థి మృతి చెందుతున్నారని, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏ.రాజశేఖర్ గౌడ్ అధ్య క్షతన క్రియాశీల సభ్యత్వ నమోదు గద్వాల వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదుకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని రాష్ట్రంలో 36 లక్షల సభ్యత్వాలు మరియు వనపర్తి జిల్లాలో రాష్ట్ర పార్టీ లక్ష్యానికి 80 శాతం పూర్తి కావడం సంతోషకరమని వనపర్తి జిల్లాలో యువమోర్చా జిల్లా మండల కమిటీలు కూ డా సభ్యత్వ నమోదులో తమకు సూచించిన లక్ష్యం సాధించుటకు తీవ్రంగా శ్రమించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న అతి ముఖ్యమైన విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం విద్యాశాఖపై నిర్లక్ష్యానికి నిదర్శనమని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఏ మంచి నిర్ణయం తీసుకున్న యువమోర్చా మద్దతుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి, పురుషోత్తం రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బీ శ్రీశైలం, యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, యుమోర్చా రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్, యుమోర్చా జిల్లా ఇన్చార్జి అరవింద్ రెడ్డి, యువమోర్చా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

**బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాము**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించి దాదాపు 110 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి అయిన సందర్భంగా బుధవారం పాఠశాల సందర్శనకు వెళ్లిన బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామి కమని నారాయణపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి అపిరెడ్డి పల్లి రాము ఒక ప్రకటనలో ఖండించారు. అరెస్టులను ప్రతి ఒక్క ప్రజాస్వామ్యవాది ఖండించాలని కోరారు.



ఈ సంఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేననీ ఇది బాధ్యతా రాహత్యమని అన్నారు. రోజు రోజుకు రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించడంతోపాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చూస్తుంటే విద్యా శాఖ పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశు ద్ధి ఉందో అర్థమవుతుందనీ విమర్శించారు.



## కేజీబీవి ఉపాధ్యాయినుల సర్వీసును క్రమబద్ధీకరించాలి

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 27 (జనంసాక్షి) :** అనాధ పేద బాలికలకు ఆవాస విధానంలో నాణ్యమైన బోధనతో పాటు మంచి ఫలితాలను సాధించే దిశగా కృషి చేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయినులు, ప్రత్యేకాధికారులు, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పునసరించి ప్రభుత్వం వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ శ్రీధర్ శర్మ పేర్కొన్నారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భోజన విరామ సమయంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయినులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ శ్రీధర్ శర్మ పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ కేజీబీవీ సిబ్బందికు ప్రభుత్వం కనీస మూల వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ప్రభుత్వం కేజీబీవీ సిబ్బందికు పిఆర్సీ సిఫార్సుల మేరకు ప్రతీ సంవత్సరం 1000/-రూపాయల ఇంక్రిమెంట్ చెల్లించి హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు ఎపి మల్లయ్య, కల్వకుర్తి, ఊర్కొండ, కేజీబీవీ పాఠశాలల ఎస్వోలు, సిఆర్టీలు, పిజిసిఆర్టీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30 వ తేదీన (శనివారం) రైతు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు విచేయుచున్న సందర్భంగా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను, సభ ప్రాంగణాన్ని బుధవారం మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ పరిశీలించారు. సీఎం సభ సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించి జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐజి సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ, విఐపీ ప్రాంతాలని పరిశీలించారు. ముఖ్యంగా సభ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటును, విఐపీల కోసం ప్రత్యేక ప్రవేశ



ద్వారాలు, నిషేధిత ప్రాంతాలను గుర్తించి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం కోసం ప్రత్యేక ట్రాఫిక్ మార్గదర్శకాలు రూపొందించమని సూచించారు. ప్రధాన రహదారులు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రాంతాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా వివిధ శాఖల సమన్వయంతో విధులు నిర్వహించాలని, అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు చెప్పారు. ప్రత్యేక భద్రతా బృందాలు మరియు డ్యూటీ చార్టులను స్పష్టంగా కేటాయించాలని పేర్కొన్నారు. హఠాత్పరిస్థితుల లో స్పందన కోసం స్పెషల్ టీములను నియమించాలని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్, ఫైర్ సర్వీసులను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యం, భద్రత ప్రధాన కర్తవ్యంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, డి.ఎస్పి వెంకటేశ్వర్లు, బోత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

**మక్తల్ నవంబర్ 27 (జనంసాక్షి)**

బాల్య వివాహ ముక్తు భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ. బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కేరళ స్కూల్‌లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కులు బాలల చట్టలు, బాల్య వివాహ నిషేధ చట్టం 2006, బాలకార్మిక చట్టం, విద్యా హక్కు చట్టం, మొబైల్ ఫోన్ వల్ల కలిగే నష్టాలు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 తదితర వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు విజయ్ కుమార్ కౌన్సిలర్, లీగల్ ఆఫీసర్ కవిత, అవుట్ రీచ్ వర్కర్ సుజాత, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నర్సింలు, కేరళ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ రమేష్ రావు, కరస్పాండెంట్ మీరా మేడం, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు, పిఈటిలు

**మఖ్తల్ నవంబర్ 27 (జనంసాక్షి)**

అక్టోబర్ 18న కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో మక్తల్ విద్యార్థి మమ్మద్ ఫర్హాన, దివ్య విద్యార్థులు పాల్గొని క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికై నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షూటింగ్ బాల అసోసియేషన్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 28 నుండి 30 వరకు బీహార్ రాష్ట్ర బుద్ధ గయలో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని బి. గోపాలం తెలిపారు. జాతీయస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన దివ్యను, మహమ్మద్ ఫర్హాన్ను అందుకు కృషిచేసిన పాఠశాలల పీఈటీలు బి. దామోదర్, అనితలను తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, సిహెచ్ ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం అభినందించారు.



## జర్నలిజంలో 30ఏళ్లు పూర్తి చేసుకున్న కలం యోధునికి ఘన సన్మానం

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 27 (జనంసాక్షి):**

1994 నుండి నేటి వరకు జర్నలిజం వృత్తిలో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన కలం యోధుడు గోలి సుదర్శన్ రెడ్డిను బుధవారం కొండారెడ్డిపల్లిలోని తన నివాసంలో రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులు, కల్వకుర్తి జలసాధన నిర్మాణ కర్త కెవిఎన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఓవైపు పత్రికలో పని చేస్తూ మరో వైపు టియుడబ్ల్యూజే,ఐజేయు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షునిగా కలం కార్మికుల సమస్యలపై నిరంతరం గళం వినిపిస్తున్న గోలి సుదర్శన్ రెడ్డిని ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వి6 వెలుగు రిపోర్టర్ నారాయణ, నాయకులు ముత్యాలరెడ్డి, అనంతరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత బస్సు స్కీమ్‌తో రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్స్

- ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్ కార్మికుల ఆటో ర్యాలీ
- ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ డిమాండ్

**నాగర్ కర్నూల్ ఆర్సీ నవంబర్ 27(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ అనుబంధ కుమ్మెర ఆటో స్టాండు నుంచి ఆటో డ్రైవర్ కార్మికుల కుమ్మెర ఆటో స్టాండ్ నుంచి ఆటో ర్యాలీ నిర్వహించడం జరిగింది, ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకై, ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని ఆటో డ్రైవర్లకు రూపాయలు 12000 /- ఇస్తానన్న హామీని నెరవేర్చాలని, ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కుమ్మెర ఆటో స్టాండ్, పాత కలెక్టర్ ఆఫీస్ నుంచి పాత బస్టాండు మీదుగా అంబేద్కర్ చౌరస్తా, పాత కలెక్టరేట్ వరకు ఆటోలు ర్యాలీ తీయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ, మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించడం వలన ఆటో కార్మికుల కు చానా ఇబ్బందులకు గురవుతున్నారు కనుక కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆటోడ్రైవర్ కార్మికులను ఆదుకోవాలని ఆటో డ్రైవర్ కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోకుండా చూసుకోవాలని మహిళలకు ఉచిత ప్రయాణం మేము వ్యతిరేకం కాదు, కానీ మా పొట్ట కొట్టడం కూడా సరైన పద్ధతి కానందున మా ఆటో కార్మికులకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్ల ద్వారా ఆటోలు ప్రభుత్వమే కొనిచ్చి, రూపాయలు 12000 ఇచ్చి ఆటో కార్ డ్రైవర్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు, ఆటో డ్రైవర్ హక్కులు



సాధించేవరకు ఏఐటీయూసీ ఆటోడ్రైవర్ కార్మికుల పక్షాన ముందుండి పోరాటం చేసి హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని వచ్చేనెల డిసెంబర్ 7 తారీఖున రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఆటోల బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చినపాగా శ్రీనివాసులు, కుమ్మెర ఆటో స్టాండ్ యూనియన్, అధ్యక్షులు ఎండి రజాక్, నాగేంద్ర గౌడు, బాలస్వామి, శివ, కుమారు, కురుమూర్తి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వాడాల బాలపీరు, ఆటో డ్రైవర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్‌పై నర్వలో భారీ నిరసన

**నర్వ (జనం సాక్షి):**

నర్వ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో నిన్న మఖ్తల్ మాజీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే,చిట్టెం రామ్మోహన్ రెడ్డి,పిలుపు మేరకు మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మళ్ళీ మళ్ళీ ప్రభలుతున్నటువంటి విష ఆహారం విషయంలో విద్యార్థుల ఆరోగ్య విషయంపై ప్రభుత్వం పూర్తిగా విఫలమైదని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ధర్నా చేయాలని పిలుపునిచ్చారు. ఈవిషయం గుర్తించిన పోలీసులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



ఆసిరెడ్డిని, మఖ్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ నర్సిములు గౌడ్, మఖ్తల్ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతుని నర్వ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టుకు నిరసనంగా నర్వ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అక్రమ అరెస్టు చేసిన బిఆర్ఎస్ నాయకులను విడుదల చేయాలని భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రెండు గంటలు అంబేద్కర్ చౌరస్తాలో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న నర్వ ఎస్సై కురుమయ్యపై అధికారులతో మాట్లాడి బిఆర్ఎస్ నాయకులను విడుదల చేశారు. ఈ నీరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## సీఎం సోదరుడి కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య

**వీపనగండ్ల, నవంబర్ 27 (జనం సాక్షి).**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి జగదీశ్వర్ రెడ్డి కూతురు వివాహ వేడుకలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య పాల్గొని నూతన వధూవరులను



ఆశీర్వదించారు. పిసిసి మాజీ నేత విహెచ్ హనుమంతు రావును మర్యాద పూర్వకంగా కలిశారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- కొనుగోలు చేసిన ధాన్యానికి స్పెషల్ డ్రైవ్ ద్వారా ట్యాబ్ ఎంట్రీ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):**
కొనుగోలు చేసిన ధాన్యానికి స్పెషల్ డ్రైవ్ ద్వారా ట్యాబ్ ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. రామాయంపేట మండలం అక్కన్నపేట్ గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తాసిల్దార్ రజనీతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు కొనుగోలు చేసిన 1,73,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీస్, ట్రక్ షీట్ జనరేట్, మిల్లర్స్ రసీదు పూర్తి చేసుకోవాలి అన్నారు. ట్యాబ్ ఎంట్రీలో అలసత్వం పనికిరాదని తెలిపారు. ఇవన్నీ పూర్తి చేసిన పక్షంలో.అప్పుడు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం ద్వారా త్వరితగతిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవ్వటం జరుగుతుందని తెలిపారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే మిల్లర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చిత్తశుద్ధితో వ్యవహరించి రైతులకు న్యాయం జరిగే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా లారీలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రవాణా చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ రజని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.



## ఎల్లమ్మ తల్లి పండుగకు హాజరైన నాయకులు

**చేర్యాల నవంబర్ 26 (జనంసాక్షి) :**
సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో తన స్వగ్రామమైన జనగామ డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారి కొమ్మూరి సంస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ- జమదగ్ని కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. వారి ఆహ్వానం మేరకు బుధవారం తన సొంత గ్రామంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు రేణుక ఎల్లమ్మ పండగ ఎల్లమ్మ జమదగ్ని ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# శివ్వంపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మధుకర్ రెడ్డి



**శివ్వంపేట నవంబర్ 27 (జనంసాక్షి)**
ఏదైనా సమస్యలు, తగాదాలు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి మాట్లాడుకొని వారి యొక్క గొడవలను పరిష్కరించుకోవచ్చునని శివంపేట కొత్త ఎస్ఐ మధుకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదివరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన మహిపాల్ రెడ్డిని కొన్ని కారణాల వల్ల మెదక్ ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే మహిపాల్ రెడ్డి స్థానంలో కొత్త ఎస్ఐగా సిద్దిపేట జిల్లా మర్కుక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మధుకర్ రెడ్డి బుధవారం శివంపేట ఎస్ఐగా స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి తగాదాలు ఏవైనా ఉంటే కూర్చుని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి గాని ఎటువంటి గొడవలుకు దిగవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గొడవలలో జోక్యం చేసుకుంటే, అనవసరమైన కేసులో ఇరుక్కోవడం తోపాటు కోర్టుల చుట్టూ తిరుగుతూ, విలువైన జీవితాన్ని, సమయాన్ని వృధా చేసుకోదని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా యువత హెల్మెట్ లేని ప్రయాణం, త్రిబుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ఇటీవల కాలంలో చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సై గుర్తు చేశారు. యువకులు డ్రక్స్ కు, గంజాయికి బానిసగా మారోద్దని ఆయన సూచించారు. అందరూ కూడా తమ యొక్క లక్షలపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### నూతన ఎస్ఐని కలిసిన ప్రెస్ క్లబ్

శివంపేట ఎస్ఐగా బదిలీపై వచ్చి బుధవారం శివంపేట పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన మధుకర్ రెడ్డిని శివంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులందరూ కొత్త ఎస్ఐని పోలీసు స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, ఉపాధ్యక్షులు వజ్జరాజు, నటరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాసంపల్లి పోచగౌడ్, సంయుక్త కార్యదర్శి బాసంపల్లి కిషోర్ గౌడ్, కోశాధికారి బుర్రా మహేష్ గౌడ్, సలహాదారు ముంద్రాతి బాలేష్, కోఆర్డినేటర్ పల్లె వీరేష్, కార్యవర్గ సభ్యులు కొత్త కుమ్మరి ప్రకాష్, పోల్దాస్ వెంకట్ స్వామి ఉన్నారు.



## కల్వకుర్తి డివిజన్ గోప నూతన కార్యవర్గం ఎన్నిక

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 27 (జనంసాక్షి):**
కల్వకుర్తి డివిజన్ గౌడ అఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప)నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షుడు ఎల్లయ్యగౌడ్ అధ్యక్షతన బుధవారం కల్వకుర్తి పట్టణంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా శేఖర్ గౌడ్, అధ్యక్షుడిగా నారాయణగౌడ్, ప్రధానకార్యదర్శిగా కృష్ణగౌడ్, కోశాధికారిగా కృష్ణయ్యగౌడ్, ముఖ్య సలహాదారులుగా బాలస్వామిగౌడ్, సాంబయ్య గౌడ్, మహిళా ప్రతినిధిగా గీత,లతో పాటు 30 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రధానకార్యదర్శి కృష్ణగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు మాట్లాడుతూ కల్వకుర్తి డివిజన్ లో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల్లో సేవలు అందిస్తున్న గౌడ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదానందంగౌడ్, వెంకట్ గౌడ్, వెంకటయ్యగౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## 161 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**అల్లాదుర్గం నవంబర్ 27 (జనం సాక్షి)**
అతివేగంతో వెళ్తున్న కారు డివైడర్ ను ఢీకొనడంతో తండ్రి కొడుకులు మృతిచెందగా ముగ్గురికి గాయాలు అయిన సంఘటన మెదక్ జిల్లా అల్లాదుర్గం వద్ద 161 జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన దేశ్ ముక్ రాజశేఖర్ తన కుటుంబంతో హైదరాబాదు నుండి బోధన్ కు వెళ్తుండగా మార్గ మధ్యలో అల్లాదుర్గం వద్ద 161 జాతీయ రహదారిపై వేగంగా బ్రిడ్జిని వీరు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో రాజశేఖర్(49) మరియు తండ్రి శివరాజ్ (70) కు తీవ్ర గాయాలయ్యాయి. మరో ముగ్గురికి స్వల్ప గాయాల పాలయ్యారు. సంఘటన స్థలానికి ఎస్సై ప్రవీణ్ రెడ్డి తన సిబ్బందితో చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాజశేఖర్ మృతి చెందారు. మిగతా వారిని మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి తరలించగా చికిత్స పొందుతూ రాజశేఖర్ తండ్రి, శివరాజ్ మృతి చెందారు. మిగతావారు గాయాలతో బయటపడ్డారు. మృతుడు రాజశేఖర్ అన్న చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.



## గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారులు

**కొండాపూర్ నవంబర్ :27 (జనం సాక్షి)**
మండల పరిధిలోని గిర్మపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. గురుకుల పాఠశాలలో సమస్యలపై జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు మండల అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ మర్రి ప్రదీప్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనము పరిశీలించి విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ఇకముందు ఎప్పటికప్పుడు మంచి పౌష్టిక ఆహారం అందించాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సిబ్బందికి సూచించారు.



## విద్యార్థులకు మెనూలో క్వాలిటీ పాటించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 27 (జనం సాక్షి ):**
వసతిగృహాల విద్యార్థుల కు అందించే మెనూలో క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రామాయంపేట మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల, కళాశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సౌకర్యాలు, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూడాలని, బియ్యం, సరుకులు నాణ్యత లేకుంటే తక్షణమే మార్చాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. మెనూ పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు అన్ని సంక్షేమ ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సౌకర్యాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని సమావేశాల ద్వారా ఆదేశించిన మేరకు సరికొత్త మెనూ కూడా వారం రోజుల్లో అందుబాటులో ఉంటుందని ఈమెను పగడ్బందీగా అమలు చేస్తామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం జోరు.. పల్లెల బేజారు!

అనుమతిలేని దుకాణాలు ప్రతి గ్రామంలోనూ ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గుక్కెడు నీరు దొరకని గ్రామాలు ఉన్నాయి గాని, మద్యం దొరకని గ్రామం లేదనేది సత్యం. పలు దుకాణాల్లో మద్యం క్వార్టర్ సీసాపై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా మందుబాబుల నుంచి వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇష్టారాజ్యంగా ఏర్పాటచేస్తున్న ఈ మద్యం, కల్లు దుకాణాలు గ్రామాల్లోని ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయి. ప్రధాన రహదారుల పక్కనే అనేక కల్లు, మద్యం విక్రయాలను నిర్వహిస్తున్నారు.

### 50కి పైగా బెల్టు, కల్లు దుకాణాలు

హత్నూర మండల వ్యాప్తంగా సుమారు 50కి పైగా మద్యం బెల్టు దుకాణాలు, కల్లు దుకాణాలు ఉన్నాయి. చాలామంది మందుబాబులు వైన్స్, బెల్టు దుకాణాల వద్దే మద్యం మత్తులో గడిపేస్తున్నారు. ఈ దుకాణాలు తమ కాపురాలను బుగ్గి పాలు చేస్తున్నాయని పల్లెప్రజలు గగ్గోలు పెడుతున్నారు. బెల్ట్, కల్లు దుకాణాల వైపు అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బడులు, దేవాలయాలు, ప్రధాన రహదా రుల వెంబడి దుకాణాలు నిర్వహిస్తున్నా వాటిని పట్టించుకోవటంలేదు. ప్రధాన సెంటరుల్లో, బస్‌లు నిలిచిచోట ఇవి విక్రయాలు జరుగుతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వీటిని అధికారులు చూడనట్లు వ్యవహరించ టంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### గుడికి చెంతనే కల్లు, మద్యం బెల్టు దుకాణాలు

మండలంలోని షేర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో గల పలుగుమీది పోచమ్మ దేవస్థానం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రసిద్ధి చెందింది.భక్తుల పాలిట కల్పవల్లిగా పేరు గాంచింది.జిల్లా వాసులే గాకుండా రంగారెడ్డి, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి నిత్యం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు.అలాంటి భక్తి ప్రపత్తులు కలిగిన ఆలయ పరిసర ప్రాంతం నేడు మందుబాబులకు అడ్డాగా మారుతోంది.ఎంతో పవిత్రమైన ఆలయం ముందే అడుగడుగునా కల్తీకల్లు , బెల్టు దుకాణాలు అడ్డగోలుగా వెలిశాయి.బెల్టు శాపుల ద్వారా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.మద్యం ఏరులై పారుతుంది.దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ముందుగానే దారి పొడుగునా కల్లు దుకాణాలు దర్శనమిస్తున్నాయి. మందుబాబులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మందుబాబులు మద్యం మత్తులో ఆలయం ముందు నర్సాపూర్ పటాన్ చెరు పట్టణాలకు రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సుల డ్రైవర్లను చితకబాదారు.ఫలితంగా ఆర్టీసీ అధికారులు ఆ తోవ గుండా బస్సు రవాణా సౌకర్యాన్ని పూర్తిగా నిలిపివేశారు.దీంతో పరిసర గ్రామాల ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు.అదే గాకుండా ఆ ప్రాంతంలో మద్యం సేవించిన మైకంలో ఆలయానికి కూత వేటు దూరంలో హత్యలు, అత్యాచారాలు జరిగిన ఘటనలు కోకొల్లలు. ఎన్నో అనర్థాలకు, ఆకృత్యాలకు కారణమవుతున్న కల్తీ కల్లు, మద్యం అమ్మకాలను ఆలయం వద్ద నిషేదించాలని భక్తులు కోరుతున్నారు. కల్తీకల్లు,మద్యం విక్రయాలను అరికట్టడంలో అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని భక్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా దేవస్థాన కమిటీ సభ్యులు స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

హత్నూర మండలంలో యదేచ్ఛగా మద్యం బెల్ట్ షాపులు కల్లు దుకాణాలు కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించకపోవడం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కల్లు నాణ్యత లేకున్నా, అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు కొనసాగుతున్న అలాగే ఆలయం దగ్గరలో మద్యం విక్రయిస్తున్న పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యం బెల్టు దుకాణాల నిర్వాహకులు ఇస్తున్న మామూళ్ళకు తలోగ్గి తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## 6 గ్యారంటీల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం

ప్రతినెలా చివరి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజానికంతో సంభాషించే మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని విని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ఇంటింటికి తెలియజేయాలని గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసే ఉద్దేశంతో బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బూత్ కమిటీ అధ్యక్షుడిగా కావలి అంజనేయులు, కార్యదర్శిగా బర్ల మల్లేష్, మాన్‌కీ బాత్ ప్రముఖ్ మిద్దె శ్రీకాంత్, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ నవీన్, సభ్యులుగా సురేష్ గౌడ్, బర్ల వెంకటేష్, మిద్దె శివ, సాయికుమార్, శివకుమార్, లక్ష్మయ్య, పెంటయ్యలను ఎన్నుకున్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ

జిల్లాలో డేటా ఎంట్రీ 55,000 కుటుంబాలకు పూర్తయిందని తెలిపారు. ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేలో అందించిన సమగ్ర సమాచారాన్ని గోప్యతతో ట్రంకు బాక్సులో భద్రపరిచి ఎంపీడీవో ఆధ్వర్యంలో, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమన్వయంతో డేటా ఎంట్రీ రాబోవు వారం రోజుల్లో తుది దశకు చేరుకుంటుందన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ రజని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా డిఆర్ఓగా భుజంగరావు బాధ్యతల స్వీకరణ

### జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఆర్ఓ

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):**

జిల్లా రెవెన్యూ అధికారిగా భుజంగరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. డిఆర్ఓగా నియామకమైన భుజంగరావు బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా డిఆర్ఓగా ప్రభుత్వం నియమించిందని తెలిపారు. రెవిన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన డిఆర్ఓకి అదనపు కలెక్టర్ నగేష్, మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు రమాదేవి, మైపాల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.



## రావెల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

**తూప్రాన్ నవంబర్ 27( జనం సాక్షి)**

తూప్రాన్ మండలంలోని రావెల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు పశువైద్యాధికారి లక్ష్మీ తెలిపారు. పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించామని వైద్య శిబిరంలో వివిధ గర్భకోశ వ్యాధులను పశువులకు గుర్తించి చికిత్స చికిత్స చేసినట్లు తెలిపారు. 20 పైగా ఆవులలో 50 కి పైగా నల్ల పశువులలో చికిత్స చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దుర్గా రెడ్డి సత్యనారాయణ ,గోపాలమిత్ర పర్యవేక్షకుడు, పశు వైద్య సిబ్బంది, రాజిరెడ్డి , లింగమూర్తి. అమరావతి ,గోపాలమిత్ర శ్రీనివాస్ రామస్వామి చిరంజీవి శేఖర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## 'రైతు పండుగ'ను విజయవంతం చేయాలి

ఈ సందర్భంగా వారు ఏర్పాట్ల పై మీడియాతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా రైతులకు వారు పండిస్తున్న పంటల సాగుపై శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, మేధావులచే సాంకేతిక శిక్షణ, అవగాహన కల్పించడానికి రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందని, సన్నరకం వరి పంటకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున రైతులు పండగ చేసుకుంటున్నారని, అందుకే రైతు పండగ జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ రైతు పండగను ఈనెల 28న ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించబోతున్నారని, మొదటి రెండు రోజులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చుట్టుప్రక్కల జిల్లాల నుంచి రైతులు విచ్చేయనున్నాట్లు వారు తెలిపారు. 30న రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు ఈ రైతుబంధులకు వస్తారని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాల్గొని రైతులనుద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. రైతులు పండించిన పంటలను ప్రదర్శించుకోడానికి దాదాపు 120 స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు స్టాళ్లు పరిశీలించిన తర్వాత వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, మేధావులు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

## ఎస్జిటి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**తూప్రాన్ నవంబర్ 27 (జనం సాక్షి)**



ఎస్జీటి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్జిటియూ ప్రధాన కార్యదర్శి జింక అశోక్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్జిటియూ శాఖ ఆధ్వర్యంలో మనోహరబాద్ మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్జీటీ లకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, పెండింగ్ డిఎలను మంజూరు చేసి ఒకేసారి చెల్లించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక హెచ్ఎం పోస్ట్‌లని మంజూరు చేయాలని ఎస్జీటీ లకు అనవసర డిప్యూటేషన్‌లను ఆపాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయులు మంజూరు చేయాలని కోరారు. జరిగింది .అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి జింక అశోక్ ఆధ్వర్యంలో మనోహరబాద్ మండల ఎస్జిటియూ నూతన కమిటీ ని ఎన్నుకోన్నారు. మండల కమిటీ అధ్యక్షుడు గా రామాయపల్లి పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ ఎంపీపీఎస్ ముప్పిరెడ్డి పల్లి ,కోశాదికారిగా నాగరాజు ఎంపిపిస్ చెట్ల గౌరరం లను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. జిల్లా మహిళా కార్యదర్శిగా ఎంపిపిఎస్ కాళ్ళకల్ ఉపాధ్యాయురాలు అరవింద ఏకగ్రీవంగా ఎన్నికయిట్లు తెలిపారు.



## ఆస్పత్రిలో చికిత్స పొందుతూ హెడ్ కానిస్టేబుల్ మృతి

### కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ ఎస్పీ ఉదయకుమార్

**రేగోడ్ నవంబర్(27)జనంసాక్షి**

మండల కేంద్రమైన రేగోడ్ గ్రామానికి చెందిన నాగప్ప గారి వీరప్ప పాపన్నపేట హెడ్ కానిస్టేబుల్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధ వారం ఉదయం మరణించారు. గతకొది ్దరోజులుగా ఊపిరితిత్తుల సంబంధిత ఇన్ఫెక్షన్‌తో హైదరాబాద్లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన వీరన్నకి ఇన్ఫెక్షన్ పెరిగిపోవడంతో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన కుటుంబాన్ని మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, ఇంటెలిజెన్సీ అడిషనల్ ఎస్పీ విశ్వప్రసాద్,మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిలు పరామర్శించారు. పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఎస్పీ ఉదయ్ కుమార్ మృతికి గల కారణాలను కుమారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబానికి అంత్యక్రియల ఖర్చులు నిమిత్తం శాఖ పరమైన నగదును భార్య బుజ్జమ్మకి అందజేశారు.వీరన్నకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. పెద్ద కుమారుడు నరేష్ పోలీస్ బెటాలియన్‌లో విధులు నిర్వర్తిస్తుండగా,చిన్న కుమా రుడు ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగిగా ఉన్నాడు. వీరప్ప మృతి పట్ల రేగోడ్‌లో విషాదశాయలు అలుముకు న్నాయి. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్, రేగోడ్ ఎస్సై పోచయ్య స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

- సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి
- సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 27 (జనంసాక్షి)**

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐఎం రాష్ట్ర నాలుగవ మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇంటింటికి సీపీఐఎం పేరుతో ప్రజల వద్ద నుంచి బుధవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న సీపీఐఎం రాష్ట్ర మహాసభలను మొదటి సారి సంగారెడ్డిలో జరగనున్నాయని అన్నారు. మహాసభలను విజయవంతం చేయడం కోసం సంగారెడ్డి జిల్లా ప్రజానీకం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం పెరుగతున్న నిత్యావసర ధరలు తగ్గించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.జిల్లాలో సింగూర్ జలాలు తాగుకు, సాగుకు జిల్లాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగూరు జలాల సాధన కోసం సీపీఐ ఎం పోరాటం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో సింగూరు. జలాలు సాగుకు ఇవ్వకపోవడం వలన వలసలు పెరిగాయన్నారు. పత్తికి మద్దతు ధర ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు వెంటనే ప్రారంభించాలన్నారు. మండలంలో అసైన్మెంట్ భూములకు పట్టా సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నరసింలు, నాయకులు అశోక్ మహేష్ రమేష్ గౌడ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నదిలో దూకి తల్లి కుమారుడు ఆత్మహత్య





- ప్రాణాలను బలిగొన్న పంచాయితీ
- రూ. 5 లక్షల జరిమాన వేశారని అవమానం
- 7 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన జోగిపేట సిఐ అనిల్ కుమార్

**జోగిపేట, నవంబర్27(జనంసాక్షి):**

దొంగతనం చేశారని, పంచాయితీ పెట్టి తేల్చాలని, పంచాయతీకి పిలవడంతో తల్లికు మారుడు మంజీర నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు.రూ. 5 లక్షలు కట్టాలని జరిమానా విధించడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన అందోల్ మండల పరిధిలోని చింతకుంట గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. మృతురాలి భర్త వడ్ల యాదగిరి ఫిర్యాదుతో ఇందుకు కారణమైన ఏడు మందిపై జోగిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు జోగిపేట సీఐ డి. అనిల్ కుమార్ తెలిపిన కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. అందోలు మండలం చింతకుంట మంజీరా నదిలో దూకి తల్లి, కొడుకుల అత్మహత్యకు పాల్పడిన ఘటనలో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. గ్రామానికి చెందిన వడ్ల శ్యామ్, అతని తల్లి వడ్ల బాలమణీలు మంగళవారం సాయంత్రం మంజీరా నదిలో దూకి అత్మహత్యకు పాల్పడ్డారు. బుధవారం ఉదయం మృతురాలి భర్త వడ్ల యాదగిరి జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఇందులో అసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెల 24వ తేదీన (ఆదివారం) చింతకుంటకు చెందిన చాంద్‌పాషా ఇంట్లో జరిగిన విందుకు సంగారెడ్డికి చెందిన బంధువులు టాటా ఏసీ ఆటోలో హాజరుకాగా, ఆదే రోజు రాత్రి ఆటో కనిపించలేదు. గ్రామానికి చెందిన వడ్ల శ్యామ్ ఆటోను ఎత్తుకేళ్లాడని సోమవారం చింతకుంట గ్రామ పెద్దలకు తెలియజేశారు. దీంతో గ్రామ పెద్దలు మంగళవారం వడ్ల శ్యామ్ కుటుంబీకులను పిలిపించి పంచాయితీ నిర్వహించారు. ఆటోను చోరీకి పాల్పడినందుకుగాను గ్రామ పెద్దలు పంచాయతీ పెట్టి రూ.5 లక్షల జరిమానాను చెల్లించాలంటూ వడ్ల శ్యామ్, అతని కుటుంబీకులపై ఒత్తడి తీసుకొచ్చారని పెర్కోన్నారు. జరిమానాను చెల్లించలేని పరిస్థితుల్లో ఉండడంతో పాటు గ్రామంలో పరువు పోయిందని భావించి వడ్ల శ్యామ్ (21) అతని తల్లి వడ్ల బాలమణి(45)లు తీవ్ర మనస్థా పానికి గురై మంగళవారం చింత కుంట వద్ద మంజీరా నదిలో దూకి అత్మహత్యకు పాల్పడ్డారు.

### మృతురాలి భర్త ఫిర్యాదుతో ఏడుగురిపై కేసు నమోదు

చింతకుంట బ్రిడ్జిపై నుంచి మంజీరా నదిలో తల్లి, కొడుకులు దూకి అత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన అస్లాం, మొగుల్, చాంద్‌పాషా, మైబెల్లి, శ్రీశైలం, శ్రీనివాస్, అంజనేయులుతో పాటు మరోకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### మంజీరాలో మృతదేహాలు లభ్యం

అందోలు మండలం చింతకుంట బ్రిడ్జిపై నుంచి మంజీరాలో దూకిన వారి మృతదేహాలు బుధవారం సాయంత్రం లభ్యమయ్యాయి. చింతకుంట గ్రామానికి చెందిన వడ్ల శ్యామ్ (21), అతని తల్లి వడ్ల బాలమణీ (46)లు మంగళవారం సాయంత్రం చింతకుంట బ్రిడ్జిపై నుంచి మంజీరాలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం ఉదయం మృతుల కుటుంబీకులు జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ పాండులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఫైర్ సిబ్బంది, చింతకుంట, సింగూరుకు చెందిన గజ ఈతగాళ్లతో మంజీరా నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వడ్ల బాలమణి (46) మృతదేహం లభ్యంకాగా, సాయంత్రం 4:30 గంటల సమయంలో వడ్ల శ్యామ్ మృతదేహం లభ్యమైంది. ఈ రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకులు అత్మహత్యకు పాల్పడడంతో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. మంజీరా నదిలో మృతదేహాలు లభ్యం కావడంతో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు మృతదేహాలను చూసేందుకు పెద్ద సంఖ్యలో చింతకుంట బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. మృతదేహాలను చూస్తూ బోరున విలపించారు.

## అల్లాదుర్గం నుండి శ్రీశైలానికి పాదయాత్ర

**ఆల్లాదుర్గం నవంబర్ 27 (జనంసాక్షి)**

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి పుణ్య క్షేత్రానికి అల్లాదుర్గంకు చెందిన భక్తులు బుధవారం పాదయాత్రగా బయలు దేరి వెళ్లారు. పాదయాత్రకు వెళ్లినవారిలో అల్లాదుర్గం గ్రామానికి చెందిన మజ్జిగ వీరేందర్ ,బత్తుల సురేష్ ,పూరటి శ్రీకాంత్, సిద్దయ్య స్వామీ, బిక్షపతి, తదితరులున్నారు





## శివాలయంలో ధార్మిక వేదిక నిర్మాణానికి భూమి పూజ

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27(జనం సాక్షి):**

జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం శివాలయం( మఠం )లో ధార్మిక వేదిక ( షెడ్) నిర్మాణం కోసం బుధవారం గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య భూమి పూజ చేశారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాలు, దసరా పండుగ పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉత్సవాలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆరు బయట నిర్వహిస్తుండడంతో ఇబ్బందికరంగా ఉండేది. ఈ సమస్య పరిష్కారానికి దాతల సహకారంతో ధార్మిక వేదిక (షెడ్) నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ప్రభాకర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు జూలకంటి ఆర్టీసీ సంగమేశ్వర్, గంగసాని రాజిరెడ్డి, తిమ్మన్న గారి ఆంజనేయులు, చౌరిగారి చిన్న రాములు, నింగుళ్ల చెన్నయ్య, ముత్యం రఘు, బొజ్జ వెంకటరమణ, చింతల రామానుజం, పెద్దపురం అశోక్ ల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు.



## సోషల్ వెల్ఫేర్ పాఠశాల తనిఖీ చేసిన ఆర్డీఓ

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):**

జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బాత్రూం డోర్లు చెడిపోయినందున బాగు చేయించాలని ప్రిన్సిపాల్ సత్యవతికి సూచించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలో వండిన ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలోకి కుక్కలు ఏ విధంగా వస్తున్నాయి.. చూసి రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మైపాల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ వసతి గృహాలు.. వసతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో కొన్ని కొన్ని మైనర్ రిపేర్లు తప్ప బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్డీవో వెంట తాసిల్దార్ మహమ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, గిర్దావర్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



## హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్‌లకు సన్మానం

**కోహెడ నవంబర్ 27 (జనంసాక్షి):**

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ,డైరెక్టర్ల పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమం హుస్నాబాద్‌లో జరుగగా ఈ కార్యక్రమానికి కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ బంక చందు అలాగే డైరెక్టర్లను శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్,క ిసాన్ సెల్ అధ్యక్షుడు భీం రెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.